# కప్ప జీవిత చరిత్ర

1. కప్ప జీవిత చరిత్రలోని దశలు?

జ. 3

2. కప్పగుడ్లు పొదిగి లార్వాగా మార్పు చెందడానికి పట్టే కాలం?

జ. 10–15 రోజులు

3. కప్పలార్వా భాగాలు?

జ. పెద్దతల, చిన్న మొండెం, తోక

4. కప్ప లార్వా నీటి మొక్కలకు వేటి సాయంతో అంటి పెట్టుకుంటుంది?

జ. ఉదరతలంలో ఉన్న అంటుబిళ్ల సాయంతో

5. కప్ప లార్వా శ్వాసక్రియని వేటితో జరుపుతుంది?

జ. రెండు జతల బాహ్య మొప్పలు

6. కప్పలార్వా టాడ్‌పోల్ లార్వాగా మారడానికి పట్టే కాలం?

జ. వారం

7. టాడ్‌పోల్ లార్వా దేన్ని పోలి ఉంటుంది?

జ. చిన్న చేప

8. టాడ్‌పోల్ లార్వా భాగాలు?

జ. నోరు, మూడు జతల బాహ్య మొప్పలు, తోక

9. గుడ్డు నుంచి పొదగబడిన లార్వాని ఏమంటారు?

జ. టాడ్‌పోల్

10. కప్పలో నోరు వచ్చే దశ?

జ. టాడ్‌పోల్ లార్వా

11. టాడ్‌పోల్ లార్వాలో పేగు ఎలా ఉంటుంది?

జ. పేగు వాచి స్ప్రింగ్‌లా చుట్ట చుట్టుకుని ఉంటుంది

12. టాడ్‌పోల్ లార్వాలో మొదట ఏర్పడే మొప్పలు?

జ. అంతర మొప్పలు

13. కప్పటాడ్‌పోల్ లార్వా నీటిలో ఏవిధంగా శ్వాసక్రియ జరుపుతుంది?

జ. మొప్పల ద్వారా

14. కప్పలో ముందరి కాళ్లు ఏర్పడే దశ?

జ. టాడ్‌పోల్ లార్వా నుంచి కప్పగా మారేటప్పుడు

15. కప్ప భూమిపైన శ్వాసక్రియను వేటి సాయంతో జరుపతుంది?

జ. ఊపిరితిత్తుల ద్వారా

16. ఒక జీవి అభివృద్ధిలో బాహ్య రూపంలో వచ్చే మార్పుని ఏమంటారు?

జ. రూప విక్రయం

17. కప్పలో రూప విక్రయాన్ని ప్రారంభించే హార్మోన్?

జ. థైరాక్సిన్

18. థైరాక్సిన్‌ను విడుదల చేసే గ్రంథి?

జ. థైరాయిడ్ గ్రంథి

19. టాడ్‌పోల్ లార్వా?

జ. శాకాహారి

20. కప్ప ఆహారం?

జ. మాంసాహారి

21. టాడ్‌పోల్ లార్వా నీటిలో ఈదేందుకు ఏది సహాయపడుతుంది ?

జ. దాని తోక

22. ఏ కప్పలో శబ్దాలు చేయడానికి రెండు స్వరకోశాలుంటాయి?

జ. మగ కప్ప

23. మగకప్ప పూర్వాంగాల చూపుడువేళ్ల మీద ఉండే ఏంప్లక్ససరి మెత్తల ఉపయోగం?

జ. సంపర్యానికి తోడ్పడతాయి

24. కప్ప ముష్కాలనుంచి విడుదలైన శుక్రకణాల సమూహాన్ని ఏమంటారు?

జ. మిల్ట్

25. స్త్రీబీజకోశం లోపల ఉండే గదులను ఏమంటారు?

జ. పుటికలు

26. స్త్రీకప్పలో అధిక సంఖ్యలో విడుదలైన అండాల సమూహం?

జ. స్పాన్

27. కప్పల్లో సంతానోత్పత్తి కాలం?

జ. జూన్ –సెప్టెంబర్ వరకు

28. కప్పలో జరిగే ఫలదీకరణం?

జ. బాహ్య ఫలదీకరణం

# దోమ జీవిత చరిత్ర

29. దోమ జీవిత చరిత్రలోని దశలు?

జ. 4

30. దోమ పెట్టే గుడ్ల సంఖ్య?

జ. 300

31. దోమగుడ్లు ఏ ఆకారంలో అమరిఉంటాయి?

జ. పడవ ఆకారంలో

32. దోమగుడ్లు పొదిగేందుకు పట్టే కాలం?

జ. 1–3 రోజులు

33. దోమ లార్వాలను ఏమంటారు?

జ. రిగ్లర్

34. దోమ లార్వా ఆహార పదార్థాలను నోటిలోకి వేటి సాయంతో స్వీకరిస్తాయి?

జ. ఆహార తూళికలు

35 దోమ లార్వా గాలి పీల్చుకోవడానికి ఉపయోగించే శ్వాసనాళం ఎన్నో ఖండితంపై ఉంది?

జ. 8వ ఖండం

36. దోమ లార్వా ఆహారం?

జ. ఆల్గి మొక్కలు, చిన్న కర్బన పదార్థాలు

37. దోమ ప్యూపా ఆకారం?

జ. కామా ఆకారం

38. దోమ లార్వాను రిగ్లర్ అంటే, దోమ ప్యూపాను ఏమంటారు?

జ. టంబ్లర్

39. దోమప్యూపా వాతావరణంలోని గాలిని వేటిసాయంతో పీల్చుకొంటుంది?

జ. శ్వాస తూర్యాల సాయంతో

40. ప్యూపా దశ కాలం?

జ. 2–7 రోజులు

41 దోమ 4వ దశ?

జ. ఇమాగో (లేదా) ప్రౌఢ జీవి

42. మానవులకు మలేరియా వ్యాధిని కలుగజేసేది?

జ. ఆడ ఎనాఫిలిస్ దోమ

43. పీతజ్వరాన్ని, డెంగూ జ్వరాన్ని వ్యాపింపచేసేది?

జ. ఏలిస్ దోమ

44. మానవునికి బోదకాలు, ఏనుగుకాలు వ్యాధులను వ్యాపింపజేసేది?

జ. క్యూలెక్స్ దోమ

45 తక్కువ ఖర్చుతో మలేరియాను అరికట్టే సులభమైన పద్ధతి?

జ. దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడడం

SAKSHI

# ఈగ జీవిత చరిత్ర

46. ఆడఈగ పెట్టే గుడ్ల సంఖ్య?

జ. 120–160

47. ఈగ జీవిత చరిత్రలోని దశలు?

జ. గుడ్డు, లార్వా, ప్యూపా, ఇమాగో

48. ఈగ గుడ్డు, లార్వాగా మారడానికి పట్టే కాలం?

జ. 1 రోజు

49. ఒక రోజు లార్వాను ఏమంటారు?

జ. మెగ్గాట్

50. ఈగ లార్వా శరీరంలోని ఖండితాల సంఖ్య?

జ. 13

51. ఈగ ప్యూపా ఆకారం?

జ. బేరల్ ఆకారం

52. ఈగలు కలుగజేసే వ్యాధులు?

జ. టైఫాయిడ్, కలరా, రక్త విరేచనాలు, క్షయ

SAKSHI